క్లుప్తంగా

గవిమఠం పోస్టర్ల విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: ప్రసిద్ధి గాంచిన గవిమఠం చంద్ర మౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర స్వామి గురువారం ఆవిష్కరించారు. గవి మఠం ఆవరణలో పీఠాధిపతుల విశ్రాంతి గదిలో గవిమఠం సహాయ కమిషనర్ చిట్టెమ్మ, ఆదోని చౌకి మఠం పీఠాధిపతి కళ్యాణస్వామి జీ, సిద్దగంగమఠం చెన్నబసవస్వామి కార్యక్ర మంలో పాల్గొన్నారు. సహాయ కమిషనర్ చిట్టెమ్మ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. 17న పీఠాధిపతుల అడ్డ పల్లకీ ఉత్సవం, 19న స్వామి మహా రథోత్సవం, 20న లంకాద హనం జరుగుతుందన్నారు.

అన్ని రంగాల్లోనూ రాణింపు



ఎంవీఐ అతికనాజ్‌ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

రాయదుర్గం రూరల్: గతంలో సాంప్రదాయం పేరుతో మహిళలకు కట్టుబాట్లు ఉండేవి, నేటి ఆధునిక యుగంలో కట్టుబాట్లు తొలగి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అతికనాజ్ అన్నారు. గురువారం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో మహిళా అధ్యాపకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త పరీషా ఫిర్దోస్,అధ్యాపకులు నాగమణి, వనిత, నారా యణ, విద్యార్థినులు పాల్గొన్నారు. చదం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం హేమలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవం నిర్వహించారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

కూడేరు: మహిళలు స్వశక్తితో ఎదగడానికి ప్రయ త్నించాలని వైద్యాధికారిణి సౌమ్యారెడ్డి పేర్కొ న్నారు. గురువారం కూడేరులోని పీహెచ్‌సీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ మాట్లా డుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారా యణ, ఎంఎల్‌హెచ్‌పీలు లోకేశ్వరి, శిరీన్, మాధ వి, రాణి, జయ, చంద్రకళ, శ్రీవిద్య, మీనా, ఏఎన్‌ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్

గుమ్మఘట్ట: మండలంలోని గోనబావిలో జగ నన్న లేఅవుట్‌లో పట్టాలు పొందిన 40 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేయిం చినట్లు సర్పంచ్ రాజేష్, వైఎస్సార్‌సీపీ నాయ కుడు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవింద, కురుబ సంఘం అధ్య క్షుడు రామాంజనేయులు, తిమ్మారెడ్డి, వీఆర్వో వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

బ్రహ్మసముద్రం : రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యమని నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శంకరనారా యణ అన్నారు. గురువారం మండల కేంద్రం లో మండల స్థాయి వైఎస్సార్ బూత్ కమిటీ సభ్యులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ముఖ్యనాయకులతో కలిసి మేము సిద్ధం – మా బూత్ సిద్ధం కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , జెడ్పీటీసీలు ప్రభావతి, మం జునాథ, మహిళా నాయకురాలు చం దనాశివాజీ , ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, మం డల కన్వీనర్ బసవరాజు, అశోక్‌రెడ్డి, నాయకులు దొణస్వామి, గోళ్ల సూరి , ములక నూరు గోవిందు, మున్సిపల చైర్మన్ రాజ్‌కు మార్, రేవన్న , గంగాదప్ప , చెలిమేపలి ఆం జనేయులు , పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం జగన్



గడేకల్లులో సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

విడపన కల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న, మండల కన్వీనర్ బసన్న అన్నారు. గురువారం గడేకల్లు,హం చనహాల్, విడపనకల్లు, తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో రైతులు కలిసి సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో హంచనహాల్, గడేకల్లు సర్పంచులు తాసీ సుశీల,నాగేపల్లి బోయ పార్వతి, వైఎస్ ఎంపీపీ రాకెట్ల పుష్పావతి, ఎంపీటీసీలు ఓబుళేసు,మాజీ సర్పంచు దేశా య్ చంద్రనాథ్, నాగరాజు,ఉలిగన్న,అశోక్ రెడ్డి, ప్రసాదు, ఉమాశంకర్, యువరాజు, భీంరావు, మహిళా రైతులు పాల్గొన్నారు.

శివరాత్రికి ఆలయాలు ముస్తాబు



విద్యుద్దీపాలంకరణలో జంబుకేశ్వరస్వామి ఆలయం



రాయదుర్గం: వేడుకలకు ముస్తాబైన గర్భాలయం

రాయదుర్గంటౌన్: మహా శివరాత్రి పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. మహాశివరాత్రి పర్వది నాన గరళ కంఠుడికి పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తులు నమ్మకం . శుక్రవారం జరిగే శివరాత్రి వేడుకలకు పట్టణంలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని హటకే శ్వరస్వామి, మార్కెండేయస్వామి, చన్నవీరస్వామి, చంద్రమౌళేశ్వరస్వామి, బీటీపీ రోడ్డులోని బసవేశ్వ రస్వామి, నేతాజీ రోడ్డులోని రామలింగేశ్వరస్వామి, కోటలో వెలసిన జంబుకేశ్వరస్వామి, రాజవిద్యాశ్ర మం, నగరేశ్వరస్వామి ఆలయం, ఓబుళాచారీ రోడ్డులో వెలసిన రేవణ సిద్దేశ్వరస్వామి ఆలయాల్లో శివునికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, జాగరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జంబుకేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు.

మహిమాన్వితం..గవి సిద్దేశ్వరం

రాయదుర్గం: శైవక్షేత్రాల్లో అత్యంత మహిమాన్వి తుడు గవిసిద్ధేశ్వరుడు. బళ్లారి– అనంతపురం జిల్లాల సరిహద్దులోని డీ హీరేహాళ్ మండలం సిద్దా పురం సమీపంలోని కొండల మధ్య వెలిశాడు. వెయ్యేళ్ల క్రితం ఉద్భవించిన శివలింగం కొన్నేళ్ల క్రితం వరకు పాడుబడి ఉండేది. కర్ణాటక మాజీ ఎం పీ హెచ్‌జీ రాములు కృషితో ఆలయం అభివృద్ధి బాటపట్టింది. సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్య క్రమాలు, లింగాల ప్రతిష్టాపన, మంటపాల నిర్మాణం చేపట్టారు. దీంతో పర్యాటక కేంద్రంగా మారింది. నేడు సినీ ప్రముఖులు, ఆంధ్ర, కర్ణాటక ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలు స్వామికి భక్తులుగా మారి తరచూ దర్శించుకుంటున్నారు.

రాత్రంతా జాగరణ..: శుక్రవారం వేకువ జాము నుంచే విశిష్ట పూజలు నిర్వహిస్తున్న అర్చకులు రాత్రి జాగరణకు సర్వం సిద్ధం చేశారు. ఆలయం వద్దే వందలాది మంది భక్తులు తరలివచ్చి జాగరణ చేయనున్నారు. రాయదుర్గం అర్బన్‌తోపాటు గుమ్మఘట్ట, డీ హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు, రాయదుర్గం మండలాల్లోని శైవక్షేత్రాలన్నీ శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి.

దేశంలోనే తొలి పాదరస శివలింగం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని రాజ విద్యాశ్రమం లో పాదరసంతో తయారు చేసిన శివలింగాన్ని దేశంలోనే 1974లో అప్పటి ఆశ్రమ పీఠాధిపతి జీవ న్ముక్తస్వాములు, జడసిద్ధేశ్వర సరస్వతీ స్వామి ప్రతిష్ఠించారు. అనంతరం హరిద్వార్‌లో ప్రతిష్ఠిం చిన పాదరస విగ్రహం దేశంలో రెండవదని ఆశ్రమ పీఠాధిపతి వాసుదేవానంద సరస్వతీ స్వామి తెలిపారు. జీవన్ముక్తస్వామి రసవాదుల్ని పిలిపించి రెండు నెలలు అహర్నిశలు కృషి చేసి రుద్రమంత్ర జపాలతో ఏడు కిలోల పాదరసాన్ని మూలికా దులతో ఘనీభవింప చేసి లింగాకృతిగా మార్చారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

భక్తుల కొంగు బంగారం రామలింగేశ్వరస్వామి..

బెళుగుప్ప: మండల కేంద్రంలోని ప్రాచీన రామేశ్వ రాలయంలో శివరాత్రి పూజలు చేయనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు సుప్ర భాత సేవ, 8 గంటల నుంచి 10 గంటల వరకు మహన్యాస పూర్వక, ఏకవార పంచామృత రుద్రాభిషేకాలు, మధ్యాహ్నం 12.15 గంటలకు శివ పార్వతుల కల్యాణోత్సవం, సాయంత్రం 4 గం టలకు ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం, రాత్రి 9.30 గంటల నుంచి 11 గంటల వరకు యామ పూజలు, అర్ధరాత్రి 12 లింగోద్భవ ఏకాదశవార రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకాలు జరు గుతాయని ఈఓ శోభారాణి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. మండలంలోని తగ్గుపర్తి ఉమామహేశ్వరాలయం, బూదిగుమ్మ సిద్ధేశ్వరాలయం, శీర్పి, దుద్దేకుంట, గంగవరం, నక్కలపల్లి, కాలువపల్లి, జీడిపల్లి, ఎర్రగుడి తదితర శివాలయాలు శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబ య్యాయి.

గుమ్మఘట్ట: మండలంలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివా లయాలు ముస్తాబవుతున్నాయి. శివాలయాలకు నూతన రంగులు వేసి విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్ అజెండా



గోపులాపురంలో వాల్మీకి మహర్షికి పూలమాల వేస్తున్న మెట్టు గోవిందరెడ్డి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

- సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభి వృద్ధి, సంక్షేమం ప్రధాన అజెండా అని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురు వారం పట్టణంలోని 27,5 వార్డుల్లో మున్సిపల్ చైర్‌ప ర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలిబాషా, 27వ వార్డు ఇన్‌చార్జ్ గోనబావి నిజాముద్దీన్, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వైఎ స్సార్‌సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

27వ వార్డులో మెట్టు గోవిందరెడ్డి పర్యటన..

27వ వార్డులోని పలు ముస్లిం మైనార్టీ కాలనీల్లో మెట్టు గోవిందరెడ్డి పర్యటించారు. ముస్లింలు ఎదు ర్కొనే అన్ని కష్టాల్లో వెంట ఉన్నాడని, సంక్షేమ పథకా లతో వారి జీవితాల్లో మార్పు తెచ్చినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, మున్సి పల్ వైస్ శ్రీనివాసయాదవ్, మాజీ కౌన్సిలర్లు గోనబావి సర్మాస్, రఘురాం, కౌన్సిలర్లు పొరాళ్ల గో విందరాజులు, దేవరాజు, షబ్బీర్, వన్నూరు స్వామి, డిష్ గోవిందు, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చా ర్జిలు బషీర్ అహ్మద్, గంగాధర్‌యాదవ్, సిద్దేశ్వర, కొలిమి ఆనంద్, హయాత్‌బాషా పాల్గొన్నారు.

పల్లేపల్లి కంచుకోట నిలుపుకుందాం

రాయదుర్గం: మండలంలోని పల్లేపల్లి వైఎస్సార్‌సీపీకి కంచుకోట అని, పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృ షి చేయాలని సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, నాయకుడు పాటిల్ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు టీడీపీని వీడి, వైఎస్సార్‌సీపీలో చేరాయి. రాజశేఖర్‌రెడ్డి, జీ కిష్టప్ప, జీ బ్రహ్మయ్య, రాజారెడ్డి, జీ ఉపేంద్ర, ఈరగిడ్డ, గొల్ల బడప్ప, వీరేష్, చిన్న నాగ, నాగరాజు, గంజయ్య, చౌడప్ప, జాని, నింగప్ప, నాగన, ఈర గిడ్డప్ప, వెట్టి సోమశేఖర, ఈర నాగ, గంగాధర, సవారప్ప, ఈశ్వరయ్య, వన్నూర్‌స్వామితో పాటు వారి అనుచ రులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగరాజురెడ్డి, పార్టీ ముఖ్య నాయకుడు శంక ర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే వాల్మీకులకు గుర్తింపు

కణేకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే వాల్మీకు లకు గుర్తింపు లభించిందని సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం గోపులాపురం లో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. వాల్మీకి మహర్షి మండపం వద్ద అర్చకులు ఉదయం శాస్త్రోక్తం గా పూజలు నిర్వహించి, విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామ సర్పంచు, విగ్రహదాత, మండపం నిర్మా ణదాత ఎస్.ప్రకాష్‌చౌదరి, నాయ కులు కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డితో కలిసి మెట్టు వాల్మీకి మహర్షికి పూలమాల వేశారు. అనంతరం మెట్టు విగ్రహ దాత ప్రకాష్‌ను సన్మానించారు. వైస్ సర్పంచు గోపాల్, నాయకులు హనుమప్ప, బోయనేని కిష్టప్ప, డి.నాగేశ్వ ర్‌రావు, రామాంజనేయులు, చంద్రశేఖర్, సునీల్, జెడ్పీటీసీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణీ, మాజీ వైస్ చైర్మన్ యం ద్రకాయల వన్నూరప్ప, కెనిగుంట రామిరెడ్డి, బండిబ సవరాజు, వై.ప్రదీప్, బోయ రవీ, బో య రమేష్, సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ.. : గోపులాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో యల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది.అమ్మవారికి అర్చ కులు ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేద్దాం



శెట్టూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య



స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న రంగయ్య

శెట్టూరు: కళ్యాణదుర్గంలో అందరం కలసికట్టుగా పని చేసి మరోసారి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవే ద్దామని సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ నాయకుడు రామాంజనేయులు తోటలో ' మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం ' అనే కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో 16 గ్రామ పంచాయతీల నుంచి బూత్ కన్వీనర్‌లు, మెంబర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు, మండల స్థాయి నాయకులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.

నియోజకవర్గ అభివృద్ధి నా నినాదం..

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కళ్యా ణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రతి గ్రామీణ రోడ్డు వేసి, రైతులకు సాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని ఎంపీ రంగయ్య తెలిపారు. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కలిసికట్టుగా పనిచే యాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, వైస్ ఎంపీపీలు ముత్యాలు, చెవుల కిష్టప్ప, నాయకులు పోస్టు రాయకృ ష్ణ, తిప్పేస్వామి, హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, ఎమ్మెఎస్ రాయుడు, వీరాంజనేయులు, రామాంజనే యులు, వీరభద్ర, సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రి స్వామి, సర్పంచులు సత్యనారాణ రెడ్డి, విరుపాక్షి గౌడ్, గంగాధర, పాలయ్య, ఈరన్న, వెంకటేశులు, నాగరాజు, గంగన్న, విరుపాక్షి, ఎంపీటీసీలు నరసిం హులు, మల్లేష్, ప్రహ్లా, ప్రకాష్, మహిళ నాయకు రాలు సంధ్యారాణి, నాయకులు సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..శివపార్వతుల కల్యాణోత్సవం

కంబదూరు: మండల కేంద్రంలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఎంపీ తలారి రం గయ్య పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పి ంచారు. సాయంత్రం స్వామిని పూల రథంలో ఊరే గించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, నాయకులు తిమ్మరాయుడు, చందన శివాజీ, బిక్కి హరి, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, ఓబన్న, ఆలయ ధర్మ కర్త మల్లూరి వెంకటేశులు, వెంకటప్ప, వసంతరా యుడు, చంద్ర, హనుమంతరాయుడు, నారప్ప, మల్లేష్, గోపి, రామస్వామి, అర్చకులు మంజునాథ్, దుర్గ పాల్గొన్నారు.

నేడు ఎంపీ రంగయ్య పర్యటన

బ్రహ్మసముద్రం : అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య మండలంలోని పలు గ్రామాల్లో శుక్ర వారం పర్యటించనున్నట్లు ఎంపీపీ కంభం చంద్రశే కర్ రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు ముప్పల కుంటలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. ఉదయం 9 గంటలకు పిల్లలపల్లిలో నూతన గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభించనున్నారు. అనం తరం ఉదయం 10 గంటలకు పడమటి కోడిపల్లిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలు ప్రారంభించ నున్నారు.

యువకుడి ఆత్మహత్య

శెట్టూరు: కోరుకున్న వాహనాన్ని కొనివ్వలేదని క్షణికావేశానికి లోనై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... శెట్టూరు మండలం అనుంపల్లికి చెందిన కేటీ ఈరన్న కుమారుడు అశోక్ (20) కొంత కాలంగా తనకు బొలెరో వాహనం కొనివ్వాలని తల్లిదండ్రు లను కోరేవాడు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, మరికొన్ని రోజుల తర్వాత వాహనం కొనుగోలు చేద్దామంటూ తల్లిదండ్రులు నచ్చచె ప్పారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి మరోసారి తనకు వాహనం కొనివ్వాలంటూ తల్లి దండ్రులతో వాగ్వాదం చేసిన అశోక్... తర్వాత తోట వద్దకు వెళుతున్న చెప్పి బయలుదేరాడు. భోజనానికి సైతం కుమారుడు ఇంటికి రాకపోవ డంతో తల్లిదండ్రులు తోటవద్దకు చేరుకున్నారు. అప్పటికే ఉరి వేసుకుని విగతజీవిగా వేలాడు తున్న కుమారుడిని చూసి బోరున విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి, తల్లి ఎస్తేరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రైతు పక్షపాతి సీఎం వైఎస్ జగన్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



స్థలం కేటాయింపు కాపీని అందిస్తున్న ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్ష పతిగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం రాకెట్లలో ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల సందర్భంగా రాకె ట్లకు రికార్డు స్థాయిలో రూ.1.47 కోట్లు మంజురు కావ డంతో 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ రైతులు అభి నందన సభ ఏర్పాటు చేశారు. పార్టీ రైతు విభాగం కార్యదర్శి, పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. రాకెట్లలో రైతులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున లబ్ధి పొందారన్నారు. రాకెట్లకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద 547 మంది రైతులకు రూ.1.47 కోట్లు మంజురు అయ్యిం దన్నారు. ఈనాలుగున్నరేళ్లలో రైతులకు రూ.7.53 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రూ.33 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైఎస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, సర్పంచ్‌లు శివమ్మ, నాగరాజు, శీనానాయక్, శ్రీని వాసులు, నాగప్ప, వంశీ, సిద్ధార్థ, శ్రీరాములు, ఇం ద్రావతి వెంకటేష్, శివమ్మ, బీసీసెల్ నాయకులు బాబు, అగ్రి బోర్డు చైర్మన్ వెంకటేష్, ఉపసర్పంచ్ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఉరవకొండ: కార్పెంటర్ల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. షిర్డీసాయి బాబా కార్పెంటర్స్ (వడ్రంగి) అసోసియేషన్ కార్యాయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆ సం ఘం నేతలు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి విన్నవిం చారు. మేజర్ పంచాయతీ కొలిమి లేవుట్ పక్కన రాయంపల్లి వెళ్లే రహదారిలో 3 సెంట్ల స్థలం కేటాయిం చింది. గురువారం కార్పెంటర్ల సంఘం నాయకులు ప్రత్యేకంగా ధన్యవాద సభ ఏర్పాటు చేశారు. సర్పంచ్ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు చేతుల మీదుగా స్థలం కేటాయిస్తూ చేసిన తీర్మాన పత్రాన్ని యువనేత ప్రణయ్‌రెడ్డి కార్పెంటర్ల సంఘానికి అందించారు. కార్పెంటర్ల సంఘం అధ్య క్షులు కొత్తకోట రహిమాన్ అధ్యక్షతన సమావేశం జరి గింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రి స్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, కార్పెంటర్ల సంఘం గౌరవ అధ్యక్షులు మహబూబ్‌బాషా, తిమ్మరాజు, గౌరవసలహాదారు ఖాజవలి, ఉపాధ్యక్షులు అబ్దుల్లా పాల్గొన్నారు.

నేడు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కూడేరు: పి.నారాయణపురానికి శుక్రవారం ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పార్లమెంట్ సమన్వయకర్త శంకర నారాయణ రాను న్నట్లు మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు.

శుభకార్యం

బెళుగుప్ప: బెళుగుప్ప సర్పంచు సాలిబాయి, వైఎ స్సార్‌సీపీ నాయకులు గాంగ్యానాయక్ కుమారుడు అశోక్‌నాయక్, వధువు శరణ్యబాయి వివాహం యలగలవంక తండాలో గురువారం జరిగింది. ఎర్ర గుడి గ్రామ వలంటీర్ నాగేంద్ర, వధువు అమృతల వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో బోయ శైలజ అనే వివాహిత గురువారం ఆత్మహత్యాయత్నం చేసింది. వివరాలు.. శైలజ, మల్లేష్ దంపతులు శంకరప్పతో టలో నివాసం ఉంటున్నారు. మల్లేష్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం లో భార్యాభర్తలు తరచూ గొడవపడేవారు. 20 రోజుల క్రితం భర్తతో గొడవపడి శైలజ పుట్టింటికి వెళ్లింది. గురువారం విషద్రావకం తాగి ఆత్మహ త్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు ఆమెను సీహెచ్‌సీకి తరలించారు.

థ్యాంక్యూ సీఎం సార్



ఎంపీ రంగయ్య సమక్షంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీవో విడుదల చేసింది. దీంతో కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం (సరోజా కాం పౌండ్)లో ఎంపీ తలారి రంగయ్యను ఉద్యోగులు కలిశారు. ఉద్యోగులు జాన్సన్, శేఖర్, గోవిందు, గంగరాజు, హనుమంతరాయుడు, పురుషోత్తం, పలువురు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట



వజ్రకరూరులో వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని ఉరవ కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీ లమ్మ,ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు మోనాలిసా అన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనం కార్యాలయం వద్ద వైఎస్సార్ చేయూత, ఇన్‌పుట్ సబ్సిడీ నిధుల విడుదల పట్ల సంబరాలు చేశారు.

సీఎం జగన్‌కు అండగా నిలవండి..: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు కోరారు. గురువారం స్థానిక రాజీవ్ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు, ప్రజాప్రతి నిధులు ఇంటింటా ప్రచారం చేశారు. మాజీ ఎం పీపీ చందా చంద్రమ్మ ,జెడ్పీటీసీ ఏసీ పార్వ తమ్మ, కూడేరు అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సుంకమ్మ, సచివాలయ కన్వీనర్ పార్వతి, పీసీ.ప్యాపిలి సర్పంచు జ్యోతి బాయి, ఎంపీటీసీ నాగలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ పత్రాలు అందించండి

కూడేరు: ప్రభుత్వం అందించిన 'గడప గడ పకూ సంక్షేమం' పత్రాలను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందించాలని ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా పంచాయతీ కార్యదర్శు లకు సూచించారు. మండలానికి 12,704 సం క్షేమ కరపత్రాలు వచ్చాయి. గురువారం సచివా లయాల వారీగా ఎంపీడీఓ వాటిని పంచాయతీ కార్యదర్శులకు అందించారు.

తక్షణ సాయం అందజేత

కంబదూరు: మండల కేంద్రానికి చెందిన షేక్ మహమ్మద్ బాషా (43) అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ. 10 వేలు నగదును సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ చేతుల మీదుగా అందజేశారు. ఎంపీటీసీ మీసేవ కుమార్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నాయకులు అలీ, ఇబ్రహీం, దాదు, వడ్డే గంగన్న, రాహుల్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ పేరుతో బాబు దొంగ నాటకం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా, మెట్టు గోవిందరెడ్డి, పామిడి వీరా

రాయదుర్గంటౌన్: బీసీ డిక్లరేషన్ పేరుతో టీడీపీ అధి నేత చంద్రబాబు మరోసారి వంచన, కుట్రలకు తెరలే పారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసిం హయ్య, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిం దరెడ్డి, జిల్లా పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 9న ఉదయం 10.30 గంటలకు మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద జరగనున్న వైఎస్సార్ సీపీ కేడర్ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్త లను ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేసేందుకు భారీ ఎత్తున పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలి పారు. నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. పార్టీ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, సచివా లయాల కన్వీనర్లు, గృహసారథులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంస్థల నాయకులు, ముఖ్య నేతలు, బూత్‌కమిటీ కన్వీనర్లు, సభ్యులతో పాటు పార్టీ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు సమావే శానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. సమా వేశంలో మాజీ ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ పామిడి వీరాం జనేయులు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పార్టీ నేతలు వన్నూరు స్వామి, కాంతారెడ్డి, కేశవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజ్ కుమార్ రహంతుల్లా, పద్మనాభరెడ్డి , పొరాళ్ల శివకు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ తోనే రాష్ట్రాభివృద్ధి

రాయదుర్గం రూరల్: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని యువనా యకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, బోర్‌వెల్ నాగిరెడ్డి, శివారెడ్డి, ఉడేగోళం సొసైటీ ప్రెసిడెంట్ భీమన్నలతో కలిసి ఆయన వడ్రహొన్నూరు, కొంతానపల్లి, కొండాపురం, బీఎన్ హళ్లి గ్రామాల్లో గురువారం ఇంటింటికీ వైఎస్సా ర్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి, సుధాకర్, గొల్ల చంద్రకళ, రేకులకుంట ఎర్రిస్వామి రెడ్డి, ఎంపీటీసీలు అరుణ్ కుమార్, శివప్ప, లక్ష్మిలతో పాటు నాయకులు కొండా పురం రామన్న, కొంతానపల్లి నాగరాజు, రాయంపల్లి రామాంజనేయులు, నగేష్ , స్టార్ డీలర్ తిప్పేస్వామి, అయ్యప్ప, వీరాపురం మహేష్ , జుంజురాంపల్లి రుద్ర ముని, బొమ్మక్కపల్లి సోమశేఖర్ రెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. 'ఫ్యామిలీ డాక్టర్'

బొమ్మనహాళ్: గ్రామీణ పేదలకు ఫ్యామిలీ డాక్టర్ వరమని పీహెచ్ వైద్యాధికారిణి మల్లీశ్వరి అన్నారు. గురువారం మండలంలోని నేమకల్లులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో వైద్యాధికారిణి 43 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన, చెన్నమ్మ, పవన్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆడపడుచులకు జగన్ అండ

రాయదుర్గంటౌన్: ఆడ పడుచులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 1,8 సచివాలయాల్లో లబ్ధిదారులతో కలిసి వైఎస్సార్ చేయూత నిధులు జమ కార్యక్రమాన్ని వీక్షించారు. వైఎస్సార్ చేయూత కింద నాలుగో విడతలో రాయదుర్గం పురపాలక సంఘంలో మొత్తం 3,472 మంది లబ్ధి దారులకు రూ.6.51 కోట్ల నిధులు జమ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భీమనపల్లి నాగ వేణి, ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, భీమనపల్లి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

కనకదాస విగ్రహావిష్కరణ



కనక దాస విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం : పోలేపల్లిలో కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస కాస్య విగ్రహ ఆవిష్కరణ ఘనం గా నిర్వహించారు. కురుబ కుల బాంధవులు జగ ద్గురు ఈశ్వరానందపురి స్వామి హాజరయ్యారు. అనంతరం గ్రామ కురుబ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాస విగ్రహాన్ని మాజీ మం త్రి మాలగుండ్ల శంకర నారాయణ తదితరులు ఆవి ష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం అ ధ్యక్షుడు బోరంపల్లి అంజనేయులు, సీపీఐ నాయ కుడు జగదీష్, కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ హంస శ్రీనివాసులు , దొణస్వామి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాగిరెడ్డిపల్లి రామాంజనేయులు , గంగాధ రప్ప, జితేంద్ర గౌడ్, మాజీ ఎంపీటీసీ లోకేష్, భీమేష్ , కురుబలు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి పూజ

కూడేరు/బొమ్మనహాళ్: కొర్రకోడు హైస్కూల్‌లో సరస్వతి పూజ గురువారం చేశారు. పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ పెద్దక్క, వైస్ చైర్మన్ గోపాల్, హెచ్‌ఎం గాయిత్రి ,సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బొమ్మనహాళ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం సర స్వతి పూజ నిర్వహించారు. అర్చకుడితో సరస్వతి దేవి విగ్రహానికి పూజలు జరిపించారు.